Centre for Teacher Accreditation

# SAMPLE QUESTIONS

Telugu Medium

# Contents

Section A : Subject Expertise .......... 2

Section B: Content Development & Planning .......... 3

Section C: Student Assessment & Remediation .......... 4

Section D: Classroom Communication & Professional Competencies .......... 5

# Section A : Subject Expertise

## *Question 1*

"ఒక పొగరుబోతు కుక్క ఉంది. అది అందరిని కరవసాగింది. దాని కాటుకి చాలా మంది గురి అయ్యారు. దాని యజమానికి చిరాకు పుట్టింది. ఆయన ఆ కుక్క మెడలో ఒక గంట వేలాడకట్టాడు. ఆ గంట చప్పుడుకి జనం జాగ్రత్తపడేవారు. దూరంగా పరుగెత్తేవారు. ఆ గంట కట్టిన నాటినుంచి పొగరుబోతు కుక్కకు మరింత గర్వం పెరిగింది. ""గణగణ మోగే ఈ గంట చూసావా? ఇది నాకెంత అందంగా ఉందో! నా గొప్పతనం చూసి నా యజమాని ఈ గంట వేసాడుతెలుసా?"" అని మురిసిపోయింది కుక్క. --------------------------పొగరుబోతు కుక్క (బుజ్జి కథలు)"

**అధ్యాపకులు సాహిత్య గ్రంథాలను, కథలను ఎన్నో విధాలుగా ఉపయోగించవచ్చు. పైన పేర్కొన్న కథ సారంలో విద్యార్థులకు చెప్పవలసిన ఒక ముఖ్యమైన అంశం ఎంచుకోండి:**

A. జంతువులు కూడా మానవుల వలెనే ప్రవర్తిస్తాయనకి తెలియజేయవచ్చు.

B. మూర్ఖత్వం అతి గర్వానికి దారి తీస్తుంది.

C. జంతువులను నియంత్రణంలో ఉంచాలి.

D. మనిషి-జంతువు సాంగత్యం అద్భుతమైన సాహచర్యం.

Marks : 1

Correct Response: Option B

## *Question 2*

**సామెతకు తగిన పదాలతో ఖాళీలను నింపండి: ____________ తెలిసినవాడు లేడు, ___________ తెలియనివాడు లేడు.**

A. అన్నీ, కొంత

B. కొంత, ఏదీ

C. అన్నీ, ఏమీ

D. ఏమీ, ఏదీ

Marks : 1

Correct Response: Option C



Centre for Teacher Accreditation

# Section B: Content Development & Planning

### *Question 3*

**ఒక తరగతి గదిలో విద్యార్థులకు, పద్యాలని బోధించేటప్పుడు,పద్య పఠన దృక్పథంలో ఏది ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.**

A. వాక్యాన్ని రూపొందించడం.

B. పదాల ప్రాస

C. పదాల అర్థం

D. లయ మరియు హావభావాలు

| |
|---|
| Marks : 1<br><br>Correct Response: Option D |

### *Question 4*

**ఒక అన్వేషణ ఆధారిత పాఠ్య ప్రణాళికలో భాగంగా, శ్రీమతి మాలిని ఆమె విద్యార్థులను ఒకదానితో ఒకటి విభేదించే ఆన్ లైన్ వనరులను కనుగొనాలని కోరుకుంటున్నారు. ప్రణాళికలోని ఏ దశలో ఈ చర్య <u>అత్యంత</u> సరియైనది?**

A. నిమగ్నము చేయుట

B. వివరణ

C. విశదీకరించుట

D. మూల్యాంకనం

| |
|---|
| Marks : 1<br><br>Correct Response : Option C |

# Section C: Student Assessment & Remediation

## *Question 5*

**మీరు ఒక చిన్న అంశంపై బహుళైచ్ఛిక పరీక్షను తీసుకుని, స్కోర్లను లెక్కించి, అతని / ఆమె నోట్ బుక్ లో ప్రతి విద్యార్థి స్కోర్ ను వ్రాస్తే, అది నిర్మాణాత్మక మదింపు యొక్క ప్రయోజనానికి ఉపయోగపడుతుందా, లేదా?**

A. అవును: చిన్న విషయాలపై విద్యార్థి పనితీరును అంచనా వేయడానికి నిర్మాణాత్మక మదింపు చేపడతారు.

B. కాదు: విద్యార్థులకు స్పష్టమైన అభిప్రాయాన్ని ఇవ్వడానికి నిర్మాణాత్మక మదింపు తీసుకోబడతాయి. ఇది ఇక్కడ ఇవ్వలేదు.

C. అవును: తులనాత్మక విద్యార్థి పనితీరు వీక్షించడానికి ఉపాధ్యాయుడు నిర్మాణాత్మక మదింపులను తీసుకుంటారు.

D. కాదు: నిర్మాణాత్మక మదింపులను చర్యల రూపంలో తీసుకుంటారు కానీ వ్రాత పరీక్షల రూపంలో కాదు.

| |
|---|
| Marks : 1<br><br>Correct Response : Option  B |

## *Question 6*

**ఈ క్రింది వాటిలో ఏది సాధారణంగా " బోధనాభ్యాస ప్రక్రియగా మదింపు" లో అతి తక్కువగా వర్తించే అంశము?**

A. స్వీయ మూల్యాంకనం
B. తోటివారి మూల్యాంకనం
C. స్వీయ అవగాహన
D. ఉపాధ్యాయుల మూల్యాంకనం

| |
|---|
| Marks: 1<br><br>Correct Response: Option D |



Centre for Teacher Accreditation

# Section D: Classroom Communication & Professional Competencies

***Question 7***

**శ్రీమతి. దివ్య 10 సంవత్సరాల పాటు ఒక ఎగువ తరగతికి చెందిన ప్రమాణాలు గల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఉన్నారు మరియు ఆమె పాఠశాల కార్యక్రమాలలో తన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించారు. ఆమె ఇటీవలే ఒక చిన్న పట్టణంలోకి మారారు. ఇప్పుడు తక్కువ-ఖర్చుతో కూడిన ప్రైవేటు పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు బోధిస్తున్నారు. ఈ పాఠశాల కార్యకలాపాలలో కూడా ఆమె తల్లిదండ్రులను పాల్గొనేలా చేయడం కొనసాగించాలా? ఇప్పటి వరకైతే ఆ పాఠశాలలో అలా చేయడం లేదు.**

A. అవును. పాఠశాల పరిమిత వనరులను కలిగి ఉంది మరియు ఆమె విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొనడానికి మరియు తోడ్పడడానికి ప్రోత్సహించాలి.

B. అవును. తల్లిదండ్రులు పిల్లల విద్యలో ఒక ముఖ్యమైన భాగము కావున పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించాలి.

C. అవును. ఈ కొత్త కార్యక్రమం వల్ల ఆమె తన కొత్త పాఠశాలలో ఒక మార్గదర్శకురాలిగా తనని తాను స్థాపించగలరు.

D. అవును. ఇక్కడ తల్లిదండ్రులు బహుశా నిరక్షరాస్యులు మరియు పేదలు కావొచ్చు, కావున ఇది వారు కూడా నేర్చుకోవడానికి మంచి అవకాశం.

| |
|---|
| Marks: 1<br>Correct Response: Option B |



Centre for Teacher Accreditation

## *Question 8*

**మీరు మీ తరగతిలో భాగస్వామ్య అభ్యసనాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థిని మరొక విద్యార్థి తో జతగా చేర్చి ఈ క్రింది పనులు ఇచ్చారు :**

**1. మీ భాగస్వామితో పాటు, ఇచ్చిన పేరాను చదివి అర్థం చేసుకోండి.**
**2. మీ నోటు పుస్తకాలలో, బోర్డు మీద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**
**3. మీ నోటు పుస్తకాలను దిద్దడం కోసం వాటిని తరగతి ముందు వరుసకు పాస్ చేయండి.**

**భాగస్వామ్య అభ్యసనాన్ని పెంచుకోవడానికి క్రింది మార్పులలో ఏది ఉత్తమమైనది?**

A. ఒకరి పనిని ఒకరు సరిదిద్దేలా 3వ స్టెప్ ను మార్చుట.

B. ఇద్దరిలో ప్రతి ఒక్క విద్యార్థి వేర్వేరు ప్రశ్నల మీద పని చేసి సమర్పించేట్టు 2వ స్టెప్ ను మార్చుట.

C. చదవటంలో నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడు తగిన ఆలోచనాభరితమైన ప్రశ్నలను బోర్డు మీద వ్రాయుటతో 1వ స్టెప్ ను మార్చుట.

D. విద్యార్థులు ఒకే వర్క్ షీట్ లో వున్న ప్రశ్నల మీద కలిసి పని చేసి సమర్పించడముతో 2వ స్టెప్ ను మార్చుట.

Marks: 1

Correct Response: Option D